## యూనిట్ 2

# 9. రైలు ప్రయాణం


"రేపటి నుంచి మాకు వేసవి సెలవులు ఇచ్చారోచ్", అంటూ ఇంట్లోకి వచ్చింది సౌమ్య. "మాకు కూడా సెలవులే", అన్నాడు కౌశిక్. సెలవుల్లో మామయ్యవాళ్ల ఊరు 'వైరా' వెళదాం అంది సౌమ్య. "రైలు ప్రయాణం చాలా సరదాగా ఉంటుంది. రైలులో పోదామమ్మా", అన్నాడు కౌశిక్. ఇంతలో వాళ్ళ నాన్న రాజమౌళి వచ్చాడు. "రైలు ప్రయాణం సరదాగా ఉండడమే కాదు, సౌకర్యంగా కూడా ఉంటుంది. బస్సు ప్రయాణంకంటే కూడా చౌకగా ఉంటుంది", అన్నాడు. అందరూ రైలులోనే వైరా వెళదామనుకొన్నారు.

మర్నాటి సాయంత్రం అందరూ రైల్వే స్టేషనుకు వచ్చారు. రాజమౌళి రైలు టికెట్లు తెచ్చాడు. వైరా పోవడానికి ఖమ్మం వెళ్ళే రైలు వస్తోందని మైకులో చెప్పారు. అందరూ సామాన్లు సర్దుకొన్నారు. కూ... అంటూ కూతవేస్తూ రైలు వచ్చి ఆగింది. సౌమ్య, కౌశిక్ సంబరపడుతూ రైలు ఎక్కారు. ఇద్దరూ కిటికీ పక్కన చేరారు. రైలు కదిలింది. సౌమ్య, కౌశిక్ కిటికీలోనుంచి బయటికి చూస్తున్నారు. చెట్లు, కొండలు, ఇండ్లు, పైర్లు తమతోనే వస్తున్నట్లుగా అనిపించింది. వాళ్ళకు ఇది చాలా వింతగా అనిపించింది. రైలు ఆగిన ప్రతి చోటా రైలు వస్తుందన్న విషయం మైకులో చెబుతున్నారు.

వీళ్ళపక్క సీటులో ఒక బైరాగి కూర్చున్నాడు. ఆ బైరాగి తంబురమీద "మౌనము వీడరా రామా!' అంటూ పాటపాడాడు. "పాట చాలా బాగుంది తాతా!" అంది సౌమ్య.

కొంతమంది, వాళ్ళు తెచ్చుకున్న భోజనాలు తింటున్నారు. సౌమ్య, కౌశిక్ కూడా అమ్మ పెట్టిన టిఫిన్ తిన్నారు. కాసేపు కబుర్లు చెప్పుకొని నిద్రపోయారు.

మర్నాడు పొద్దున రైలు ఖమ్మం స్టేషన్‌లో ఆగింది. అందరూ రైలుదిగారు. వాళ్ల తాతయ్య గౌరీపతిగారు స్టేషనుకు వచ్చారు. అందరూ కలిసి బస్సులో వైరాకు చేరుకొన్నారు. మామయ్యవాళ్ళ ఇంటికి వెళ్ళారు.



© SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి




(అ) పాఠంలో ఉన్న చిత్రంలో ఎవరెవరు? ఏమేమి చేస్తున్నారో చెప్పండి?

(ఆ) వేసవి సెలవులు ఇస్తే మీరేం చేస్తారు?

(ఇ) సెలవుల్లో మీరు వెళ్ళిన ప్రాంతం గురించి చెప్పండి.

(ఈ) మీరెప్పుడైనా రైలు ప్రయాణం చేస్తే, దారిలో ఏమేమి చూశారో చెప్పండి.




### II చదవండి



(అ) కింది పదాలను చదవండి. పాఠంలో వాటిని గుర్తించి గీత గీయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| వైరా | రైలు | పైర్లు | సెలవులు | మైకు | మౌనం |
| బైరాగి | కొండలు | చెట్లు | వింత | నిద్ర | కిటికీ |

(ఆ) కింది బొమ్మలు గురించి మాట్లాడండి. పదాలను చదవండి. అక్షరాలు చెప్పండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| సైకిలు | రైలు | నౌక | గౌను |
|  |  |  |  |
| టైరు | ఔటు | పౌడరు | మైకు |

(ఇ) కింది పదాలను చదవండి గీత గీసిన అక్షరాల తేడాను గమనించండి.

సైకిలు - పౌడరు రైలు - గౌను

"ఐ" అనే ధ్వని ఉన్న అక్షరం ఏది?

"ఔ" అనే ధ్వని ఉన్న అక్షరం ఏది?

" ై " ఉంటే "ఐ" అని చదవాలి.

" ౌ " ఉంటే "ఔ" అని చదవాలి.

© SCERT not to be republished

(ఈ) కింది అక్షరాలమధ్య తేడా, గుర్తిస్తూ చదవండి. వీటితో ఏర్పడే పదాలు చెప్పండి. ఆ పదాలతో వాక్యాలు చెప్పండి.

| | | |
|---|---|---|
| అ | ఐ | ఔ |
| ె | ై | ౌ |
| క | కై | కౌ |
| గ | గై | గౌ |
| చ | చై | చౌ |
| జ | జై | జౌ |
| ట | టై | టౌ |
| డ | డై | డౌ |
| త | తై | తౌ |
| ద | దై | దౌ |
| న | నై | నౌ |
| ప | పై | పౌ |

| | | |
|---|---|---|
| ె | ై | ౌ |
| బ | బై | బౌ |
| మ | మై | మౌ |
| య | యై | యౌ |
| ర | రై | రౌ |
| ల | లై | లౌ |
| వ | వై | వౌ |
| శ | శై | శౌ |
| ష | షై | షౌ |
| స | సై | సౌ |
| హ | హై | హౌ |
| ళ | ళై | ళౌ |

© SCERT not to be republished

ఉదా: చౌక

సంతలో టమాటాలు చాలా చౌకగా దొరుకుతాయి.

ఉ) కింది పదాలను, వాక్యాలను ధారాళంగా చదవండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సైకిలు | ఇరవై | తౌడు | గౌను | యాభై | ఔటు | పైరు |
| జైలు | గౌను | లైటు | పైసలు | గౌరి | చైను | శైలజ |
| తౌడు | వైరు | డైరీ | గౌరవం | మైనా | సైరను | బౌలరు |
| రైలు | జౌళి | పౌడరు | బైకు | చౌక | నౌకరు | మైకు |
| నౌక | పౌరుషం | రైతు | గోడౌను | ఔషధం | | |

నా పేరు గౌరి.
మా తాత పేరు రాజమౌళి.
మా ఊరు కైకలూరు.
మా తాతగారి ఊరు సైదాబాదు.
నేను మా మామగారి ఊరికి పోయాను.
పొలంలో పైరును చూశాను.



(ఊ) కింది వాక్యాలను చదవండి. గీత గీసిన అక్షరాలను సరిచేసి రాయండి.

1. పాప గను వేసుకుంది.
   పాప ________ వేసుకుంది.
2. గదిలో లటు వెలుగుతోంది.
   గదిలో ________ వెలుగుతోంది.
3. రలు కూత కూసింది.
   ________ కూత కూసింది.
4. గౌరి డరీ రాసింది.
   గౌరి ________ రాసింది.
5. రాజు మకులో పాటలు పాడాడు.
   రాజు ________ పాటలు పాడాడు.



© SCERT not to be republished

## III రాయండి



(అ) కింది పట్టికలోని అక్షరాలకు గుణింతాలు రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ై | కై | | | | | | | | | | | | | | | | | | | | |
| ౌ | కౌ | | | | | | | | | | | | | | | | | | | | |

పై అక్షరాలతో పదాలు రాయండి.

ఉదా: కైక  గౌను  ________  ________  ________

________  ________  ________  ________  ________


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

(ఆ) కింది వాక్యాలను గీతలలో అందంగా రాయండి.

సైకిలు టైరులో గాలి లేదు

గౌరి పౌడరు రాసుకుంది

రైలులో హైదరాబాదుకు పోయాను

© SCERT not to be republished

(ఇ) కింది గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి.


| | | | | |
|---|---|---|---|---|
| కు | మై | గౌ | కై | ల |
| నౌ | ర | క | లం | తై |
| రై | దై | వం | తౌ | డు |
| రి | గౌ | సు | కౌ | లు |
| లై | టౌ | టు | రు | టై |

ఉదా: మైకు

(ఈ) ా ి ీ ు ూ ె ే ై ొ ో ౌ గుణింతాలతో మరొకొన్ని పదాలు రాయండి.

| ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పాప | కాకి | చీమ | ఆకు | కూర | నూనె | గేదె | మైకు | కొండ | కోతి | చౌక | గంప |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |


## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. పేరు రాయండి. దాన్ని గురించి రాయండి.



## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) రైలు, సైకిలు, విమానం ఇలా ప్రయాణ సాధనాల బొమ్మలను సేకరించండి. వాటిని ఇతర భాషల్లో ఏమంటారో రాయండి.



## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. ై, ౌ ఉన్న అక్షరాలు గల పదాలను పాఠంలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ై, ౌ ఉన్న అక్షరాలు గల పదాలను, వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | ై, ౌ ఉన్న అక్షరాలు గల పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | బొమ్మను గురించి వాక్యాలు రాయగలను. పేరు సూచించగలను. | ఔను / కాదు |



© SCERT not to be republished

యూనిట్ 2

# స్నేహితుడి సహాయం

చదువు - ఆనందించు

ఒక చెరువులో తాబేలు ఉండేది. ఆ చెరువుకు దగ్గరలో ఉండే ఒక నక్కతో దానికి స్నేహం ఏర్పడింది. ఒకరోజున వాళ్ళిద్దరూ పిచ్చాపాటీ మాట్లాడుకుంటూఉండగా అక్కడికి చిరుతపులి వచ్చింది. అది గమనించిన నక్క, తాబేలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని తమ నివాసస్థానాలవైపు పరుగెత్తాయి. నక్క మాత్రం వేగంగా పరుగెత్తి తన బొర్రెలోకి దూరింది. తాబేలు మెల్లగా నడుస్తుంది కాబట్టి తన చెరువును చేరుకోలేకపోయింది. చిరుతపులి ఒక్క గంతులో దాన్ని చేరుకొంది. తాబేలుకు ఎక్కడా దాక్కోడానికి అవకాశం చిక్కలేదు. చిరుతపులి తాబేటిని నోట కరచుకొని, దాన్ని తినడానికి ఒక చెట్టు కిందకి తీసుకువెళ్ళింది. కాని, తన పళ్ళతోను, గోళ్ళ బలంతోను ఎంత ప్రయత్నించినా తాబేలు పైనున్న పెంకును కొరకలేక పోయింది. నక్క తన బొర్రెనుంచి ఇదంతా చూస్తూ ఉంది. దానికి తన స్నేహితుడైన తాబేలును కాపాడే ఒక ఉపాయం తోచింది. బొర్రెనుంచి తొంగి చూస్తూ నక్క అమాయికంగా ఇలా అంది: “చిరుతపులిగారూ! తాబేలు శరీరంపైనున్న పెంకును సులభంగా కొరికే మార్గం చెబుతాను. దాన్ని నీటిలోకి విసరండి. కొద్దిసేపట్లోనే అది నానుతుంది. దానిమీదున్న పెంకు మెత్తనవుతుంది. కావలిస్తే పరీక్షించి చూసుకోండి,” అంది.

చిరుతపులి, “సరే! ఇప్పుడే పరీక్షిస్తాను” అని తాబేటిని నీటిలోకి విసిరేసింది. ఇంకేమి! తాబేలు చెరువునీటిలో హాయిగా ఈదుకుంటూ నీటి అడుగుకు చేరింది. తాబేలు రాకకోసం ఎదురుచూస్తూ గట్టునే ఉండిపోయింది చిరుతపులి.

© SCERT not to be republished